క్లుప్తంగా

నియామకం



నర్సంపేట : నర్సంపేటలోని 8వ వార్డుకు చెందిన నాడెం నాగేశ్వర్ పట్టణ కాంగ్రెస్ కార్యదర్శిగా నియామకం అయ్యారు. ఈ మేరకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నాగేశ్వర్‌కు బుధవారం నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వేముల సారంగంగౌడ్, మోటం రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా బాబా

నర్సంపేటకు చెందిన మహ్మద్ బాబా(డిష్‌బాబా) కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా నియామకమయ్యారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాధవరెడ్డి బాబాకు బుధవారం నియామక పత్రం అందజేశారు.

ట్రేడ్ లైసెన్స్‌లు తప్పనిసరి

సంగెం : మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో వ్యాపారాలు నిర్వహించే వారు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకోవాలని ఎంపీఓ కొమురయ్య ప్రకటనలో తెలిపారు. తమ వ్యాపారాలకు సంబంధించిన శాఖల నుంచి లైసెన్స్‌లు పొందినప్పటికీ గ్రామపంచాయతీల నుంచి నిర్ణయించిన ట్రేడ్ లైసెన్స్ ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించాలన్నారు. ఇప్పటికే గ్రామాల్లో ట్రేడ్ లైసెన్స్‌లు పొందనివారికి ఆయా పంచాయతీ కార్యదర్శుల ద్వారా నోటీసులు జారీ చేశామన్నారు. సంగెం గ్రామంలో నిర్వహిస్తున్న రెండు వైన్స్‌షాపులకు ఇప్పటికే మూడు సార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందించడం లేదన్నారు. వారిపై తదుపరి చర్యలకు ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు.

బాధ్యతల స్వీకరణ



రాజగోపాల్, సీఐ

దుగ్గొండి : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో సీఐగా రాజగోపాల్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ సీఐగా పనిచేసిన శ్రీనివాస్‌నాయక్ బదిలీపై పర్వతగిరికి వెళ్లగా అక్కడ సీఐగా పనిచేస్తున్న రాజగోపాల్ బదిలీపై దుగ్గొండికి వచ్చారు.

కంకి పట్టే మిషన్ దగ్ధం

నల్లబెల్లి : మొక్కజొన్న చేను కోస్తుండగా ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి (కంకి పట్టే మిషన్) దగ్ధమైంది. ఈ ఘటన మండలంలోని ముచ్చింపుల శివారులో బుధవారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నాగరాజుపల్లి గ్రామానికి చెందిన బాదావత్ రమేష్ కంకి పట్టే మిషన్ నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నడు. ముచ్చింపుల శివారులో ఎర్రబెల్లి రమేష్ మొక్కజొన్న చేను కోస్తుండగా.. ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. మంటలు ఆర్పేందుకు స్థానికులు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. ఈ ప్రమాదంలో సుమారు రూ.5 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితుడు రమేష్ తెలిపాడు.

అభినందన

గీసుకొండ : మండలంలోని ఊకల్‌హవేలి నాగేంద్ర సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రధాన అర్చకుడు సముద్రాల సుదర్శనాచార్యులు జ్యోతిష్య శాస్త్రంలో పీజీ పట్టా పొందారు. బుధవారం ఈ మేరకు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయ 16స్నాతకోత్సవం సందర్భంగా ఆయనకు పీజీ పట్టాను వైస్‌చాన్స్‌లర్ సంగెడ కిషన్‌రావు, రిజిస్ట్రార్ బట్టు రమేశ్ అందించి పలువురు అభినందించారు.

సన్మానం

పర్వతగిరి : తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా ఎన్నికైన అజ్మతుల్లా హుస్సేన్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, నాయకులు మోహన్, రాజు హుస్సేన్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు.

ప్రాంగణ నియామకాలు

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని లక్నెపల్లి శివారు బాలాజీ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ప్రాంగణ నియమకాలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ హరిహరన్ అన్నారు. ఎడ్‌వేద బిజినెస్ డెవలప్‌మెంట్ సంస్థ ఆధ్వర్యంలో ప్రాంగణ నియామకాలు చేపట్టారు. ఈ నియామకాల్లో సివిల్, ఈఈఈ, మెకానికల్, ఈసీఈ, సీఎస్ఈ విభాగాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఎంపికైన వారికి బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి నియామక పత్రాలను అందజేశారు.

పరామర్శ



పర్వతగిరి : మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన కొత్తూరి విమల ఇటీవల గుండెపోటుతో మృతి చెందింది. కాగా బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు అరూరి రమేష్ బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.

ఘనంగా సైన్స్ దినోత్సవం

నర్సంపేట: మాట్లాడుతున్న సిద్దార్థ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి



వర్ధన్నపేట: ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలలో..



జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో బుధవారం జాతీయ సైన్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్లు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమ ప్రదర్శనలను తోటి విద్యార్థులు, సందర్శకులకు వివరించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు.

\- సాక్షి నెట్‌వర్క్



నర్సంపేట: జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎగ్జిబిట్స్‌ను వివరిస్తున్న విద్యార్థులు



పర్వతగిరి: కేజీబీవీలో..



నల్లబెల్లి: విద్యార్థులకు సూచనలిస్తున్న ఉషారాణి



గీసుకొండ: మచ్చాపూర్‌లో..



నర్సంపేటరూరల్: పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు



దుగ్గొండిలో..



సంగెం: గవిచర్ల మోడల్ స్కూల్‌లో..



నెక్కొండ: రెడ్లవాడ ఆర్డీఎఫ్ పాఠశాలలో..



చెన్నారావుపేటలో..



నెక్కొండ: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



పర్వతగిరి: కొంకపాక పాఠశాలలో..



రాయపర్తిలో..



నర్సంపేట: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

ఆటోడ్రైవర్‌కు ఆర్థికసాయం



గీసుకొండ : మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ నాంపల్లి రమేశ్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కోలుకోక మంచాన పడ్డాడు. కాగా అతడికి మెడిసిన్, కుటుంబ పోషణ నిమిత్తం మనుగొండకు చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు అల్లం బాలకిషోర్‌రెడ్డి బుధవారం రూ.20 వేల నగదు అందించారు. కాంగ్రెస్ నాయకులు తుమ్మనపెల్లి శ్రీనివాస్, మర్రెడ్డి, ప్రభాకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తిలో..

రాయపర్తి : మండలంలోని జగన్నాథపల్లిలో అనారోగ్యంతో మృతిచెందిన నారబోయిన మధుసూదన్, మైలారం గ్రామానికి చెందిన గూడెల్లి శ్రీనివాస్ కుటుంబాలను ఎస్ఆర్ఆర్ అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి బుధవారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

మిత్రుడి కుటుంబానికి చేయూత

రాయపర్తి మండలంలోని మైలారం గ్రామానికి చెందిన శ్రీనివాస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా తనతో చదివిన తోటి స్నేహితులు బుధవారం పరామర్శించారు. అనంతరం స్నేహితుడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అతనితో చదివిన 1994–95 బ్యాచ్‌కు చెందిన స్నేహితులు రూ.31,200లను అందజేశారు. రత్నాకర్, రత్నాకర్ రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, యాకయ్య, నాగమల్ల సంతోష్‌కుమార్, రామగిరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చదువులో రాణించాలి

చెన్నారావుపేట : విద్యార్థులు చదువులో రాణించాలని నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ మిషన్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్ అన్నారు. ఈ మేరకు మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్‌లో 9, 10 తరగతుల విద్యార్థులకు ప్రేరణ, కేరీర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం పోటీ పరీక్షలకు సిద్ధపడుతున్న విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేశారు.

పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

వర్ధన్నపేట : మండలంలోని ఇల్లందకు చెందిన బత్తిని జీవన్ డిసెంబర్‌లో తన ఫోన్ పోగొట్టుకుని సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేశాడు. వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్‌కుమార్ ట్రేస్ చేసి మొబైల్‌ను పట్టుకుని బుధవారం జీవన్‌కు అందించారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

● ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు విద్యాబోధన అందిస్తున్నాయని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట మండలంలోని గురిజాల జిల్లా పరిషత్ సెంకడరీ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈవేడుకలకు మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారంతో పాటు అన్నిరకాల వసతులను కల్పించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తానన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెడల్స్‌ను అందించి సన్మానించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు నృత్యాలు చేశారు. వేడుకల్లో ఎంపీటీసీ బండారి శ్రీలత, పీఏసీఎస్ చైర్మన్ రమేష్,



సమావేశంలో మాట్లాడుతున్న మాధవరెడ్డి

మాజీ సర్పంచ్ గోడిశాల మమత, గుంటూరుపల్లి మాజీ సర్పంచ్ కర్నాటి పార్వతమ్మ, గ్రామపెద్దలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వజ్రోత్సవం

రాయపర్తి : మండలంలోని కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హెచ్ఎం, ఎంఈఓ నోముల రంగయ్య ఆధ్వర్యంలో వజ్రోత్సవాలను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తక్కెళ్లపల్లి రవీందర్ రావు పాల్గొని మాట్లాడారు. పాఠశాలలకు కావాల్సిన వసతులు, విద్యార్థులకు సదుపాయాలను సమకూర్చే విధంగా పూర్వ విద్యార్థులు తోడ్పడాలన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

విజయవంతం చేయాలి

నర్సంపేట: హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ టెక్నాలజీ ఆడిటోరియంలో మార్చి 3వ తేదీన జరిగే నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్(ఎన్‌హెచ్ఆర్‌సీ) వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎన్‌హెచ్ఆర్‌సీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ డ్యాగల శ్రీనివాస్ కోరారు. పట్టణంలో జిల్లా ఉపాధ్యక్షుడు బేతి భాస్కర్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వేడుకలకు ముఖ్య అతిథిగా గవర్నర్ తమిళిసై, విశిష్ట అతిథిగా హ్యూమన్ రైట్స్ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ చంద్రయ్య హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బేతి భాస్కర్, భూక్య భద్రునాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరి రవికుమార్, జిల్లా కార్యదర్శులు గొడిశాల అశోక్‌కుమార్, పసుల అశోక్‌కుమార్, నాగవెంకటప్రసాద్, మోడెం మౌనిక, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రత్నం సతీష్

సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి

నల్లబెల్లి: బీజేపీ చేపట్టిన విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రత్నం సతీష్ అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని నారక్కపేట, గుండ్లపాహడ్, రుద్రగూడెం, నల్లబెల్లి గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు (గురువారం) మండల కేంద్రంలో సంకల్పయాత్ర సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బైక్, కారు ఢీ..

ఒకరికి గాయాలు

నర్సంపేట రూరల్ : బైక్‌ను కారు ఢీకొట్టడంతో ఒకరికి తీవ్రగాయాలైన సంఘటన నర్సంపేట పట్టణంలోని సర్వాపురంలో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. సర్వాపురం గ్రామానికి చెందిన ఎడ్ల సతీష్ ఓ గ్యాస్ కంపెనీలో పనిచేస్తున్నాడు. ద్విచక్రవాహనంపై వెళ్తుండగా సర్వాపురంలోని ఎల్‌డీ మార్ట్ వద్దకు చేరుకునే సరికి కారు ఢీకొట్టడంతో సతీష్ ఎగిరిపడిపోవడంతో రెండు కాళ్లు విరిగిపోయాయి. వెంటనే స్థానికులు 108లో నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం వరంగల్ రెఫర్ చేశారు.

టైలర్లను ఆదుకోవాలి



జెండా ఆవిష్కరిస్తున్న హరిప్రసాద్

నెక్కొండ : వృత్తినే నమ్ముకొని జీవనం సాగిస్తూ.. ఆర్థిక ఇబ్బందులు పడుతున్న టైలర్లను ప్రభుత్వం ఆదుకోవాలని మేరు సంఘం జిల్లా అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా కుట్టు మిషన్ సృష్టికర్త ఎలియాస్ హోవే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సంఘం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. సమాజంలో గొప్పగా జీవించడానికి మానవులకు వివిధ రూపాల్లో దుస్తులు కుట్టి అందాన్ని, హోదాను పెంచే టైలర్లు ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు కొత్తకొండ గణేష్, సంగ వెంకటేశ్వర్లు, కీర్తి సురేష్, రామగిరి సతీష్, గట్ల వరుణ్, రామగిరి లక్ష్మయ్య, రాజేష్, సరళ, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు



పర్వతగిరి: పరీక్ష కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు



రాయపర్తి: పరీక్ష రాసేందుకు వస్తున్న విద్యార్థులు

పర్వతగిరి : మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 174మందికి 169మంది విద్యార్థులు హాజరయ్యారని ఎగ్జామినేషన్ చీఫ్ సూపరింటెండెంట్ సమ్మయ్య, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ ప్రసాద్ తెలిపారు. అలాగే ఆదర్శ పాఠశాలలో 191మంది విద్యార్థులు పూర్తిగా హాజరైనట్లు ఎగ్జామినేషన్ చీఫ్ సూపరింటెండెంట్ గణేష్ తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై వెంకన్న ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

ఖానాపురం : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో 127 మంది విద్యార్థులకు గాను 121 మంది హాజరయ్యారని, ఆరుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. కాగా ఖానాపురం మండలంలోని బుధరావుపేట మోడల్‌స్కూల్‌కు చెందిన ఓ విద్యార్థిని భూపతిపేట నుంచి పరీక్ష కేంద్రానికి వస్తున్న క్రమంలో ఆలస్యమైంది. దీంతో సెంటర్ వద్దకు చేరుకోగా 16నిమిషాలు ఆలస్యం కావడంతో అధికారులు, పోలీసులు అనుమతించలేదు.

రాయపర్తి : మండలకేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో బుధవారం నిర్వహించిన పరీక్షలకు విద్యార్థులు హాజరయ్యారు. పరీక్ష సెంటర్‌ను వర్ధన్నపేట సీఐ సూర్యప్రకాష్, స్థానిక ఎస్సై వడ్డె సందీప్‌కుమార్‌లు సందర్శించి పరిశీలించారు.ఏఎస్సై సదానందం, పోలీసులు సంపత్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

నర్సంపేట : నర్సంపేటలోని ఉదయశ్రీ హైస్కూల్‌లో బుధవారం స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అనితజగదీశ్వరరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలంటే నిరంతరం కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సూరిపల్లి పాఠశాలలో..

నెక్కొండ : మండలంలోని సూరిపల్లి హైస్కూల్‌లో బుధవారం స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డీఈఓగా బానోత్ అంజన్న, ఎంఈఓగా భూక్యా వరుణ్‌సందేశ్, హెచ్ఎంగా ఆంగోత్ వంశీ, ఉపాధ్యాయులుగా విద్యార్థులు వ్యవహరించారు. హెచ్ఎం పరమేశ్వర్, పీఈటీ రాంబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

దుగ్గొండి ఉన్నత పాఠశాలలో..

దుగ్గొండి : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి సహచర విద్యార్థులకు పాఠాలు బోధించారు.



చెన్నారావుపేట: ఉపాధ్యాయులతో విద్యార్థులు

ప్రధానోపాధ్యాయురాలిగా తాళ్ల రుచిత, జిల్లా విద్యాశాఖ అధికారిగా బత్తుల నవ్య, ఉపాధ్యాయులుగా ఝాన్సీ, హరిణి, అక్షయ, శ్రావణి, ధరణి, శ్రీజ, హారిక, అంజలి, రక్షిత, జస్సికా, అకాష్, రాహుల్, పవన్‌కుమార్, నవదీప్, వెంకటేష్, రేవంత్, మోహన్, హరికృష్ణ, చరణ్ వ్యవహరించారు. ఉత్తమ బోధన చేసిన విద్యార్థి ఉపాధ్యాయులకు పాఠశాల హెచ్ఎం ఎలగొండ రామస్వామి బహుమతులు అందించారు.

జల్లీలో..

చెన్నారావుపేట : మండలంలోని జల్లీలో బుధవారం స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం సరళ, నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.



నెక్కొండ: సూరిపల్లి పాఠశాలలో..



రాయపర్తిలో..

రాయపర్తి : మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయంపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు పాక పద్మావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏబీసీడీ వర్గీకరణకు పోరాడాలి

గీసుకొండ : మాదిగ హక్కులు, పార్లమెంటులో ఏ,బీ,సీ,డీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందే వరకు మాదిగలు పోరాడాలని మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షుడు గనిపాక ప్రదీప్ పిలుపునిచ్చారు. బుధవారం గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ మొగిలిచర్లలో మాదిగ హక్కుల దండోరా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దండోరా జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నాయకులు అరుణ్‌కుమార్, దయాకర్, నమిండ్ల మధు, రామంచ యాకూబ్, ల్యాదల్ల సుదర్శన్, కొర్నేల్ తదితరులు పాల్గొన్నారు.



మొగిలిచర్లలో జెండా ఆవిష్కరిస్తున్న ప్రదీప్

వైస్ ఎంపీపీగా శ్రీనివాస్



నెక్కొండ : ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం జరిగిన వైస్ ఎంపీపీ ఎన్నికలో కర్నూరపు శ్రీనివాస్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి నర్సంహారెడ్డి (అసిస్టెంట్ డైరెక్టర్, ఏరియా వెటర్నరీ ఆస్పత్రి నర్సంపేట) తెలిపారు. మండలంలో 16 ఎంపీటీసీ సభ్యులు ఉండగా నెక్కొండ–2 ఎంపీటీసీ (వైస్ ఎంపీపీ) రామారపు పుండరీకం అనారోగ్యంతో రెండేళ్ల క్రితం మృతి చెందాడు. ఈ నేపథ్యంలో ఈ నెల 22న వైస్ ఎంపీపీ ఎన్నికకు సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ క్రమంలో బుధవారం ఎన్నిక ప్రక్రియను అధికారులు చేపట్టారు. కాంగ్రెస్ తరఫున పత్తిపాక ఎంపీటీసీ బండారుపల్లి వినయకుమారి, బీఆర్ఎస్ తరఫున అలంకానిపేట ఎంపీటీసీ కర్నూరపు శ్రీనివాస్ ఇరువురు నామినేషన్లు వేశారు. నామినేషన్ల పరిశీలన అనంతరం మధ్యాహ్నం 2గంటలకు ఎన్నిక నిర్వహించగా వినయకుమారికి ఏడుగురు, శ్రీనివాస్‌కు ఎనిమిది మంది మద్దతుగా చేతులెత్తారు. దీంతో ఎన్నికల అధికారి శ్రీనివాస్ ఎన్నికైనట్లు ప్రకటించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నర్సంపేట డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహించారు.

నర్సరీల్లో షేడ్ నెట్ ఏర్పాటు చేయాలి



నర్సరీని పరిశీలిస్తున్న అధికారులు

పర్వతగిరి : ఎండాకాలం దృష్ట్యా నర్సరీల్లో షేడ్ నెట్లు ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ శంకర్ సూచించారు. ఈ మేరకు మండలంలోని మూడెత్తుల తండా, శ్రీనగర్, మల్యా తండా, చింతనెక్కొండ, భట్టు తండా, తూర్పు తండా, గుగులోత్ తండా, ఏనుగల్ గ్రామాల్లో బుధవారం నర్సరీలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో వంద మంది కూలీలతో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలన్నారు. నర్సరీల్లో వనసేవక్ ఉదయం, సాయంత్రం మొక్కలకు నీళ్లు పట్టి సీడ్స్ వేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఓ సుశీల్, ఎంపీటీసీలు, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఏలు, తదితరులు పాల్గొన్నారు.